జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

శనివారం | 3-1-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 556 పేజీలు: 4 వెల : రూ.7

## ఏడాదిలోగా..

* రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం * గత పాలనలో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టు పట్టించారు
* క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమి వివరాలు * టెక్కలిలో భూములు కబ్జాపై దర్యాప్తు
* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు * అక్కయ్యవలసలో పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రారంభం

# రీసర్వే పూర్తి



**కోటబొమ్మాళి/శ్రీకాకుళం, జనవరి 2(వార్త):** గత పాలనలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, ప్రభుత్వానికి అందుతున్న వినతుల్లో 90 శాతం ఈ శాఖకు సంబంధించినవే ఉండటం శోచనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజ రాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం అక్కయ్యవలసలో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో ఆయన పాల్గొని రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామసభలో మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే తప్పుల తడకగా మారిందని, వేలాది మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇటీవల జిల్లా కలెక్టర్ తో కలిసి కూర్చుని ఒక్కరోజులో సుమారు 4,000 రెవెన్యూ సమస్యలను పరిష్కరించామన్నారు. ఏడాది కాలంలోగా ఎటువంటి తప్పులు లేకుండా రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని, కొత్త పాస్‌పుస్తకాల మంజూరులో ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సవరిస్తామన్నారు. గత పాలకుల్లా పుస్తకాలపై, సర్వే రాళ్లపై ఫొటోలు వేసుకోకుండా, తాము అధికారిక రాజముద్రతో వీటిని అందజేస్తున్నామని స్పష్టం చేశారు. అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో చెన్నైలో ముద్రించిన ఈ- పాస్‌పుస్తకాలను పాస్‌పోర్టు తరహాలో నేరుగా రైతుల ఇంటికే పోస్టల్ ద్వారా పంపేలా భవిష్యత్తులో ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. పుస్తకంలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూమి వివరాలన్నీ కనిపిస్తాయని, యజమానికి తెలియకుండా ఎవరైనా రికార్డులను టాంపర్ చేయాలని చూస్తే వెంటనే మొబైల్‌కు అలర్ట్ వచ్చేలా భద్రత కల్పిస్తున్నామన్నారు. టెక్కలి ప్రాంతంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రభుత్వ భూముల కబ్జాలపై దర్యాప్తు జరుగుతోందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అక్కయ్యవలస గ్రామానికి రోడ్డు వెడల్పు చేస్తామని, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఇదే వేదికపై పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బోయిన రమేష్, స్థానిక రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఈనెల 11, 12 తేదీల్లో మళ్లీ రెవెన్యూ సదస్సు: కలెక్టర్

రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11, 12 తేదీల్లో మళ్లీ రెవెన్యూ సదస్సు నిర్వహిస్తామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఇప్పిలి గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామంలోని 911 మంది రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే 22ఏ భూ సమస్యలను పరిష్కరించామని, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆన్‌లైన్ రశీదులతో పాస్ పుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు. ఒకవేళ పంపిణీ చేసిన పుస్తకాల్లో ఏవైనా తప్పులు ఉంటే, వాటిని సరిచేసేందుకు జనవరి 11, 12 తేదీల్లో ఇప్పిలిలో మరోసారి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. ఇప్పిలి, బలివాడ, కుందువానిపేట, కనుగులవానిపేట రెవెన్యూ భూముల్లో ఉన్న సమస్యలను రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. శ్రీకూర్మం రీ-సర్వేలో దొర్లిన తప్పులను సరిదిద్దడంతో పాటు, నోషనల్ ఖాతాలో ఉన్న భూములను క్రమబద్ధీకరించేందుకు కృషి చేస్తానన్నారు. ఆర్డీఓ సాయి ప్రత్యూష మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం నిరంతర ప్రక్రియ అని, రైతుల హక్కుల పరిరక్షణకు తమ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం తహసీల్దార్ గణపతి, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, పీజీ పేట, అలిగాం, ఇప్పిలి, బలివాడ పంచాయతీల సర్పంచులు, కనుగులవానిపేట, కుందువానిపేట, కల్లేపల్లి గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ పండగలా సాగింది. ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేశారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఈ పుస్తకాలను అందజేస్తున్నట్టు తెలిపారు. నాలుగో విడత భూ సర్వే కొనసాగుతోందన్నారు.







## రైతుల మేలుకోసమే రీ సర్వే

* కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

కుటుంబంతో ఎలాంటి రక్త సంబంధాలు కొనసాగిస్తామో.. అలాంటి బంధమే భూములతో కూడా ఉంటుందని.. ఆ బంధాన్ని బలపరిచే బాధ్యత కూటమి సర్కారు తీసుకుందని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ అన్నారు. గార మండలం అంపోలు గ్రామంలో జరిగిన రీ సర్వే ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఎంతమంది ప్రజా ప్రతినిధులు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నా అనేక భూ సమస్యలు ఇంకా ఉండనే ఉన్నాయన్నారు. సమయం, ఖర్చులు, ప్రయాసలు పెరుగుతూ ఉన్నా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. ఈ రీ భూ సర్వే ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవ్వాలని ఆకాంక్షించారు. గతంలో మాదిరిగా భూ సమస్యల పరిష్కారానికి ప్రజలు ప్రభుత్వం వద్దకు వెళ్ళే విధంగా కాకుండా.. ఈ సారి భిన్నంగా ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చే ఏర్పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేశారని.. ఈ గొప్ప ఆలోచన అని తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీయాలకు ఆస్కారం లేదని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భూ సర్వే పేరుతో అనేక తప్పులు జరిగాయని ఆరోపించారు. గతంలో ఆరు వందల గ్రామాల్లో రీ సర్వే జరిగితే.. ఎవరికీ సంబంధం లేకుండా వ్యవహారం జరిగిందని అన్నారు. భూమికి సంబంధించిన రైతుకు సమాచారం లేకుండా, ఊరికి సమాచారం లేకుండా.. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఇరవై రోజుల్లో హడావిడిగా చేసి అనేక తప్పులకు ఆస్కారం ఇచ్చారని అన్నారు. మొత్తంగా బలవంతంగా జరిగిన కార్యక్రమంగా గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే పేరు తెచ్చుకుందని ఆరోపించారు. అందరికీ కొత్త తలనొప్పులు తెచ్చిపెట్టిన గత సర్వే నుండి ఉపశమనం అందిస్తూ.. 182 రోజుల వ్యవధితో సుదీర్ఘంగా చేపడుతున్న ఈ సర్వే రైతులకు ఉపశమనం అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో భూసర్వే అంటే భయం వేసేది అని, కాని ఈ సారి అందుకు భిన్నంగా ప్రతీ ఒక్కరి మాటకు విలువ ఇస్తూ.. సమగ్రంగా సర్వే జరగనుందని స్పష్టం చేశారు. రైతుల మేలు కోసమే ఈ సర్వే జరుగుతుందన్నారు. నాలుగవ విడత భూ సర్వే లో మొత్తంగా శ్రీకాకుళం జిల్లాలో రెండు వందల గ్రామాల్లో జరగనుందని, అన్ని చోట్ల విజయవంతంగా సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యు అధికారులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.









జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## యూటీఎఫ్ ఆధ్వర్యంలో పదో తరగతి మోడల్ పేపర్ల పంపిణీ

**మందస, జనవరి 2(వార్త):** యూటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పదో తరగతి మోడల్ పేపర్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ పేపర్లను పంపిణీ చేసినట్లు ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హరిపురంలో చదువుతున్న 120మంది విద్యార్థులకు నిష్ణాతులైన సీనియర్ ఉపాధ్యాయులతో తయారు చేయబడిన, ఇంగ్లీష్ మీడియం యూటీఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లు అందజేశారు. యూటీఎఫ్ పూర్వపు జిల్లా కార్యదర్శి గున్న రమేష్ మాట్లాడుతూ మోడల్ పేపర్లకు అయ్యే ఖర్చు పదివేల రూపాయలను విజయవాడలో స్థిరపడ్డ బాలిగాం గ్రామస్తులైన అజితేస్ టెక్నాలజీ సంస్థ ప్రతినిధులు అందజేశారని, ప్రతీ సబ్జెక్టులో 4 మోడల్ పేపర్లు చొప్పున ఉంటాయని, వీటిని బాగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చునని, శత శాతం ఉత్తీర్ణతకు ఇవి ఎంత గానో సహాయ పడతాయని తెలిపారు. కార్యక్రమంలో పీజీటీ గున్న రమణబాబు, ఉపాధ్యాయులు లఖినాన సాంబమూర్తి, జి.కృష్ణారావు, వై.రవి, ఎల్.సాంబమూర్తి, ఎస్.లింగరాజు పాల్గొని, పుస్తక దాతలకు అభినందనలు తెలిపారు.



## అంగన్‌వాడీలు చిత్తశుద్ధితో పని చేయాలి




**మందస, జనవరి 2(వార్త):** అంగన్‌వాడీలు చిత్తశుద్ధితో పని చేయాలని పలాస నియోజకవర్గం ఎంఎల్ఏ గౌతు శిరీష అన్నారు. మందస ప్రాజెక్ట్ పరిధిలో పని చేస్తున్న 34మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలకు మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతి పొందారు. వీరికి పదోన్నతి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందివ్వాలన్నారు. కేంద్రాల్లోని చిన్నారులను తమ పిల్లలుగా చూసుకోవాలని కోరారు. మంచిగా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం భేటీ బచావో-భేటీ పడావో, బాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఐ.సి.డి.ఎస్ సీడిపిఓ పి. అరుణ, ఎంపీడీఓ వై.వెంకటరమణ, సూపర్వైజర్లు సీహెచ్ వీ రామలక్ష్మి, పి.జయలక్ష్మి, జె.లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజ సేవలో ఎన్ఎస్ఎస్ పాత్ర కీలకం




**పలాస, జనవరి 2(వార్త):** సమాజ సేవలో ఎన్ఎస్ఎస్ పాత్ర కీలకమని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి అన్నారు. పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం పలాస మండలం సున్నాడ గ్రామంలోని మండల ప్రజా మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రాంగణంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ 2021లో కళాశాల స్థాపించబడినప్పటి నుంచి నిర్వహిస్తున్న తొలి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఇదేనని తెలిపారు. ఈ శిబిరం ఈరోజు నుండి వారం రోజుల పాటు కొనసాగుతుందని వెల్లడించారు. ప్రిన్సిపాల్ విద్యార్థులకు పలు దిశానిర్దేశాలను సూచిస్తూ, సమాజ సేవలో ఎన్ఎస్ఎస్ పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు అభివ ృద్ధి చేయడం, సమాజంతో అనుసంధానం చేయడం లక్ష్యాలుగా పెట్టుకుందని, ఇది ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను గుర్తించి, పరిష్కరించే అవకాశం కల్పిస్తుందని అన్నారు. శిబిరం మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు "స్వరా?ంధ్ర%--%స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. మధు, సున్నాడ గ్రామం మండల ప్రజా మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మధు రావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కేటింగ్ పోటీల్లో స్వర్ణభారతి విద్యార్థుల ప్రతిభ



**ఇచ్ఛాపురం, జనవరి 2(వార్త):** గతనెలలో జరిగిన జిల్లా స్థాయి స్పీడ్ స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో స్థానిక స్వర్ణభారతి ఇంగ్లీషు మీడియం హై స్కూల్ నుంచి 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 26 మెడల్స్, సర్టిఫికెట్స్ సాధించారు. 10 గోల్ట్, 10 సిల్వర్, 6 బ్రాంజ్ మెడల్స్ సాధించడంపై స్థానిక స్వర?భారతి విద్యాసంస్థల అధ్యక్షుడు చాట్ల తులసి దాస్ రెడ్డి విద్యార్థిని విధ్యార్థులకు అభినందించారు. జనవరి 10, 11 తేజలలో జరిగనున్న రాష్ట్ర స్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీల్లో తిరుపతి వేదికగా పాల్గొనబోతున్నారు. స్థానిక స్వర్ణభారతి స్కూల్ నుంచి 10 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. సంస్థకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోచ్ బి. చంద్రవతి, గోపాలకృష్ణ, హై స్కూల్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించండి



**మెళియాపుట్టి, జనవరి 2(వార్త):** ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పాతపట్నం నియోజకవర్గ బీజేపీ సమన్వయకర్త డాక్టర్ సలాన శరత్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలో పోలీసు స్టేషన్ వద్ద స్థానిక ఎస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో పలువురు ద్వీ చక్రవాహన దారులకు సలాం శరత్ కుమార్ నేత ృత్వంలో హెల్మెట్ల పంపిణీ చేశారు. .ఈ సందరరేగా శరత్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల గత కొంతకాలంగా ద్వీచక్రవాహణదారులు రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ల లేకపోవడంతో గాయాలు పాలై మ ృత్యువాత పడుతున్నారని తెలియజేస్తూనే ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో శరత్ కుమార్ తో పాటు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, బీజేపీ నాయకులు సలాన రాఘవ రావు, వంజంగి రమేష్, భూపతి, శశి, నక్క వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వరుడి సన్నిధిలో గుజరాత్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సునీత అగర్వాల్

**జలుమూరు, జనవరి 2 (వార్త):** శ్రీముఖలింగేశ్వర స్వామిని గుజరాత్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సునీత అగర్వాల్ కుటుంబసమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న చీఫ్ జస్టిస్ దంపతులకు ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. ఆలయ చరిత్ర, విశిష్టతలను అర్చకులు వివరించారు. ఆలయంలోని శిల్పకళను, నిర్మాణ వైభవాన్ని ఆమె ప్రశంసించారు. ఆలయ ప్రశాంత వాతావరణం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి



**మందస, జనవరి 2(వార్త):** ఆంధ్ర- ఒరిస్సా గిరిజన గ్రామాల సరిహద్దు సమస్య పరిష్కరించాలని, మందస జూనియర్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని మందసలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేయాలని, మందసలో ఐటీడీఏ భవన నిర్మాణం పూర్తి చేయాలని ఆదివాసి గిరిజన సంఘం ఐటిడిఏ ఏపీవో గారికి వినతి పత్రం ఇచ్చారు. మందసలో జరిగిన గిరిజన దర్బార్లో మందస మండలానికి సంబంధించిన అనేక గిరిజన సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్ష, సహాయ కార్యదర్శులు సవర గురునాథ్, సవర ధర్మారావు, సవర భావన మాట్లాడుతూ మందస మండలంలో మూడు పంచాయతీలకు సంబంధించి ఐదు గిరిజన గ్రామాలైన మాణిక్యపట్నం, మధ్యకళ్ళు, దలసరి, కొండమీర, గుడ్డికూడ సరిహద్దు సమస్యలు కారణంగా ఆ గ్రామాలలో గిరిజన భూములను, చెరువులను, స్మశానాలను ఒరిస్సా నుంచి వచ్చినవారు ఆక్రమించుకుంటున్నారని మా భూములు ఆక్రమించవద్దు అంటే ఒరిస్సా ప్రభుత్వం, అధికారులు కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. మాణిక్యపట్నంలో మంచినీటి బోరు నిర్మించాలని, విద్యుత్ స్తంభాలు మార్చాలని, భావనాపురంలో తిత్లి తుఫాన్ కారణంగా వంగిపోయిన విద్యుత్ స్తంభాలు మార్చాలని, బుడంబో నుండి భావనాపురం వరకు రోడ్డు నిర్మించాలని, స్మశానాలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, మాణిక్యపట్నం, బలి యాసాయి, భావనాపురం అంగన్వాడీ భవనాలు మంజూరు చేయాలని, చిన్న బరంపురం జంక్షన్ నుండి సింగుపురం వరకు రోడ్డు రిపేర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. బుడార్సింగ్ పంచాయతీని రెండుగా విడగొట్టి ఎస్టీ పంచాయతీని ఏర్పాటు చేయాలని, బిత్తర బంద గిరిజన గ్రామానికి అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని, గిరిజన ప్రాంతానికి త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేయాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సవర కృష్ణ, సవర జగన్, సవర కైలాస్, సవర కాలింజీ, సవర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'మందస'ను అభివృద్ధి పథంలో నడిపించండి



**మందస, జనవరి 2(వార్త):** మందస సమస్యలని పరిష్కరించాలని మందస అభివ ృద్ధి కమిటీ నాయకులు, గిరిజన నాయకులు కోరారు. ఈ మేరకు గిరిజన దర్బార్ లో వినతిపత్రాలు అందజేశారు. దీనికి సంబంధించి వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మందస మండలంలో గణనీయమైన సంఖ్యలో గిరిజన ప్రజలు నివసిస్తూ జీవనోపాధి, విద్య, వైద్యం, రవాణా వంటి మౌలిక వసతుల కొరతను ఎదుర్కొంటున్నారు. గిరిజనుల సామాజిక-ఆర్థిక అభివృద్ధి దృష్ట్యా కింది అవసరాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాం. గిరిజనుల కోసం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చేయాలని, సమగ్ర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తే, చుట్టుపక్కల గిరిజన గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. అత్యవసర పరిస్థితుల్లో దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం తగ్గుతుంది. మందస మండలంలో గిరిజన విశ్వవిద్యాలయం నిర్మించాలని, గిరిజన విద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధి కోసం మందస మండలంలో ఒక గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం అత్యంత అవసరం. దీనివల్ల స్థానిక యువతకు విద్యా అవకాశాలు పెరుగుతాయి.

ఎన్‌హెచ్-16 కు డబుల్ రోడ్ కనెక్టివిటీ చేయాలని, మందస మండలం నుండి జాతీయ రహదారి ఎన్‌హెచ్-16కు సరైన డబుల్ రోడ్ కనెక్టివిటీ లేకపోవడం వల్ల రవాణా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ రహదారి అభివ ృద్ధి గిరిజన గ్రామాల అభివ ృద్ధికి కీలకం. గిరిజన మార్కెట్ నిర్మాణం చేయాలని, గిరిజనులు తమ వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు విక్రయించుకునేందుకు మందస మండలంలో ప్రత్యేక గిరిజన మార్కెట్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇది వారి ఆదాయ వ ృద్ధికి దోహదపడుతుంది. మందసలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని, అన్ని గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడేందుకు మందస మండలంలో ఒక ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయడం చాలా అవసరం. దీనివల్ల విద్య, వైద్యం, ఉపాధి కోసం ప్రయాణం సులభమవుతుంది. ఈ సమస్యలను పరిశీలించి, గిరిజనుల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## రబీ పంటలో ఎరువులకు కొరత లేదు

**పలాస, జనవరి 2(వార్త):** రబీ పంటలో ఎరువులకు కొరత లేదని పలాస తాసిల్దార్ టి కళ్యాణ్ చక్రవర్తి స్పష్టం చేశారు. శుక్రవారం కార్యాలయం నుంచి మాట్లాడారు.

ప్రస్తుతం రబీలో వేసిన పంటలకు (అపరాలు, వరి పంట, ఏ ఇతర పంటలు వేసుంటే) యూరియా అవసరం ఐతే అవసరమైతే పిఎసిఎస్ బ్రాహ్మణతర్ల, పిఎసిఎస్ పలాస, మన గ్రోమోర్ సెంటర్ పలాసలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. యూరియా లభ్యత వివరాలు: బ్రాహ్మణతర్ల పిఎసిఎస్ 127 బస్తాలు (5.715 టన్నులు), పలాస పిఎసిఎస్102 బస్తాలు(4.59 టన్నులు, చినంచలలో 19బస్తాలు( 0.855 టన్నులు), పలాస మన గ్రోమోర్, : యూరియాలో 98బస్తాలు( 4.41 టన్నులు),28-28-0: 525 బస్తాలు( 26.25 టన్నులు), 20-20-0-13: 248 బస్తాలు( 12.4 టన్నులు), ఎస్ ఎస్ పి 159 బస్తాలు (7.95 టన్నులు), తాళాసు గోవిందరావు ఎరువుల దుకాణంలో డి.ఏ.పి: 470 బస్తాలు(23.5 టన్నులు, 28-28-0: 367 బస్తాలు(18.35 టన్నులు), 20-20-0-13: 158 బస్తాలు (7.9 టన్నులు), ఎంఓపి 148 బస్తాలు (7.4 టన్నులు), ఎస్ ఎస్ పి 56 బస్తాలు( 2.8 టన్నులు), రైతులకు అవసరమైనచో మీకు దగ్గరలోని సొసైటీకి గానీ, మన గ్రోమోర్ కి లేదా తాళాసు గోవిందరావు ఎరువుల దుకాణం వద్దకు వెళ్ళి తీసుకోగలరని పలాస తాసిల్దార్ కోరారు. ఈ ఎరువులు అందించడంలో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్న, (యూరియా ఇవ్వకపోవడం, అధిక ధరకు విక్రయించడం) ఉంటే అక్కడి నుంచే నేరుగా తనకు, మండల వ్యవసాయ అధికారి పోలారావుకి తెలియజేయాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి ఫోన్ నెంబర్ 8331056215%అ%వారికి తెలియజేయాలని రైతులను కోరారు.

## రాజముద్రతో నూతన పాస్ పుస్తకాలు




**పోలాకి, జనవరి 2 (వార్త):** ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్‌లతో కూడిన నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం నేటి నుంచి ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగనుందని నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి తెలిపారు.శుక్రవారం పోలాకి మండలం కొల్లివలస గ్రామంలో రీ సర్వే పూర్తైన గ్రామాలకు సంబంధించి ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాలను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కూటమి నాయకులు, అధికారులతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన పాస్‌పుస్తకాలలో ఉన్న లోపాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆ సమస్యలను అధిగమిస్తూ జగన్ బొమ్మ స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్‌లతో కూడిన కొత్త పాస్‌పుస్తకాలను రైతులకు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 6,688 గ్రామాల్లో రీ సర్వే పూర్తిచేసిన కూటమి ప్రభుత్వం వెబ్‌ల్యాండ్ వివరాల ఆధారంగా 21.80 లక్షల పట్టాదారు పాస్‌పుస్తకాలను ముద్రించిందని ఎమ్మెల్యే వివరించారు. ఈ పాస్‌పుస్తకాల ద్వారా భూ వివరాల్లో పారదర్శకత, భద్రత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పీఏసీఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు, మాజీ సర్పంచులు ప్రగడ సూరిబాబు, చిట్టి సింహాచలం, భైరి సుందరరావు, సాధు రాజన్నాయుడు, తహశీల్దార్, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రారంభం



**నరసన్నపేట, జనవరి 2 (వార్త):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల నిర్వహించిన రీ సర్వేలో గుర్తించిన భూములకు సంబంధించిన రైతులకు రాజ ముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తహశీల్దార్ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం నరసన్నపేట మండలం యారబాడు సచివాలయ పరిధిలో సుమారు నాలుగు వందల మంది రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, భూముల రికార్డులను సరిచేసి రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. వారం రోజుల పాటు మండలంలోని వివిధ సచివాలయాల్లో ఈ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భూములపై హక్కులు మరింత పటిష్టమవడంతో పాటు, రైతులకు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడంలో సౌలభ్యం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మాలించండి..పర్యావరణం పరిరక్షించండి




**పలాస, జనవరి 2 (వార్త):** పలాస ప్రాంతంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి నిర్మూలించాలని.. పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిగించాలని వినతిపత్రాన్ని పలాస మున్సిపల్ కమిషనర్ ఐ.శ్రీనివాసులకు శుక్రవారం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. దీనిపై స్పందిస్తూ మున్సిపల్ కమిషనర్ ఇ.శ్రీనివాసులు ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలే తగ్గించుకొనే విధంగా అలవాటు పడాలని కోరారు. క్యాన్సర్ వంటి రోగాలు నుండి బయటపడవచ్చునని అన్నారు. ప్రజలు మీ వార్డులో మున్సిపల్ వాహనం వచ్చేటప్పుడు తడి చెత్త, పొడి చెత్తను వేరుచేసి బండిలో నేరుగా వేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో కుక్కలు, పశువులు చెత్త కోసం వచ్చే బాధ తప్పుతుందని తెలియజేశారు. ప్రజలు, యువత, స్వఛరేద సంస్థలు భాగస్వామ్యం అయి ప్రభుత్వం నిర్వహించే ప్రతి శనివారం కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి పొట్నూరు శ్రీనివాసరావు, రైల్వే అధికారి దివాకర్, ఉపాధ్యాయులు బీర అప్పారావు, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి సీర నాగేశ్వరరావు, ఎన్జీవో నాయకులు, గ్రీన్ ఆర్మీ సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తహసీల్దార్ శ్రీకాంత్

**మందస, జనవరి 2(వార్త):** జనవరి 1న పేద విద్యార్థులకు సాయం చేయడానికి సంకల్పించారు. మందస తహసీల్దార్ మిస్క శ్రీకాంత్.. దీంతో పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందజేయడానికి ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా మందస మండల విద్యాశాఖాధికారి మర్రిపాటి లక్ష్మణరావుకు పేద విద్యార్థులను గుర్తించి, వారికి ఈ మెటీరియల్ అందజేయాల్సిందిగా కోరారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో గ్రీన్ ఫీల్డ్ కార్గో ఎయిర్ పోర్టు ప్రత్యేకాధికారి ఎం. వెంకటేశ్వరరావు, పలాస ఆర్డీఓ జి.వెంకటేశ్ చేతుల మీదుగా తహసీల్దార్ మిస్క శ్రీకాంత్ ఎంఈఓ లక్ష్మణరావుకు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కింతలి రామకృష్ణ, ఎంఆర్ఐ ఇందిర. సర్వేయర్ బొడ్డపాటి బాబురావు పాల్గొన్నారు.





జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## శ్రీముఖలింగంలో భూ రీ సర్వే ప్రారంభం

**జలుమూరు, జనవరి 2 (వార్త):** శ్రీముఖలింగం రెవెన్యూ గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండో విడత సమగ్ర భూ రీ సర్వే కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది.

ఈ సర్వేను పద్ధతిగా, పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ తహశీల్దార్ ఆర్. పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సతీశ్ పాల్గొని మాట్లాడుతూ, భూ సర్వే ప్రక్రియలో రైతుల హక్కులు కాపాడాలని, ఎవరికి కూడా అన్యాయం జరగకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సర్వే పూర్తయ్యే వరకు రైతులు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. మండల సర్వేయర్ టీ. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ భూ రీ సర్వేలో వీఆర్వోలు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు. భూ హద్దులు స్పష్టత పొందడం, భూ వివాదాలకు పరిష్కారం లభించడం ద్వారా రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని అధికారులు తెలిపారు.



# రైతుల సంక్షేమానికే ప్రభుత్వం పెద్దపీట

### - ఎమ్మెల్యే గౌతు శిరీష
### -రంగోయిలో రైతులకు
### పాస్‌బుక్‌ల పంపిణీ

**పలాస, జనవరి 2(వార్త):** కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పెద్ద పీట వేస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు పాస్ బుక్ లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు వారి యొక్క భూముల విషయంలో పట్టాదార్ పాస్ పుస్తకాల్లో జగన్మోహన్ రెడ్డి ఫోటోలుతో సహా వైఎస్సార్ జగన్ మోహన్ రెడ్డి భూహక్కు పత్రాలు అని చెప్పి ప్రతి పేజీలోనా తన యొక్క ఫోటోలను ముద్రించి వైసిపి రంగులతో కూడిన పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ చేశారన్నారు. వీటి పైన ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత రావడమే కాకుండా గత సాధారణ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి లోకేష్ బాబు దృష్టికి ప్రజలు తీసుకువెళ్లగా, ఈ సమస్య అయితే ఆనాడే ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందన్నారు. మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజ్యముద్రలతో కూడిన ఏ విధమైన తప్పులు లేకుండా భూహక్కుదారులకు ఎవరి ఫోటోలు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని, ఏదైతే మాట ఇచ్చారో ఆ మాట నిలబెట్టుకోవడం కోసం ఈ రోజు నుంచి తొమ్మిదవ తేదీ వరకు ప్రతి రెవెన్యూ గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి నాయకులు అధికారుల సమక్షంలో ప్రజలకు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధపడిందని, అందులో భాగంగానే ఈ సందర్భంగా స్థానిక రైతులు చాలా ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్రంధి వెంకటేష్, తాసిల్దారు టి కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీడీఓ వసంత్ కుమార్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పీరికట్ల విఠల్, పలాస పిఏసి అధ్యక్షులు వంకల కూర్మారావు, దువ్వాడ సంతోష్, మురిపింటి కుమరరాజ, కుత్తుమ్ ప్రకాష్, గోరకల తులసీదాస్, బొత్స భాస్కరరావు, కుత్తుం మాధవరావు, ఢిల్లేశ్వరరావు, కర్రి శేఖర్, మల్యాల శ్రీనివాస్ రైతులు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీసీల రక్షణ చట్టం చారిత్రక ముందడుగు



**ఇచ్ఛాపురం, జనవరి 2(వార్త):** బీసీల రక్షణ చట్టాన్ని అమలుచేయడానికి ముందుకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కాళ్ల జైదేవ్ కృతజ్ఞతలు తెలియజేసారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జ్ యలగాల నూకానమ్మ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరావు యాదవ్, అనేక మంది రాష్ట్ర, జాతీయ నాయకులు బీసీలపై జరుగుతున్న దాడులు, అన్యాయాలపై అనేకసార్లు పోరాటాలు, ధర్నాలు, దీక్షలు నిర్వహించి, ముఖ్యమంత్రి ని ప్రత్యక్షంగా కలిసి సమస్యలను వివరించారు. అలాగే జాతీయ అధ్యక్షులు ఆర్ కృష?య్య తో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కూడా కలిసి బీసీలకు జరుగుతున్న అన్యాయాలను దేశ స్థాయిలో ప్రతిపాదించారు. ఈ నిరంతర పోరాటాల ఫలితంగా, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ పోరాట ఫలితంగా బీసీల రక్షణ చట్టానికి సంబంధించిన ముసాయిదా చట్టం రూపొందించి న్యాయ శాఖకు పంపించడం జరిగిందని అన్నారు. ఇకపై బీసీలపై దాడులకు పాల్పడితే జైలు శిక్ష తప్పనిసరి అనే స్థాయిలో చట్టపరమైన రక్షణ కల్పించబడుతోందని, మాట మీద నిలబడే నాయకత్వాన్ని మరోసారి నిరూపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, అలాగే కూటమి ప్రభుత్వానికి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కాళ్ల జైదేవ్ హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.బీసీల హక్కుల రక్షణ దిశగా ఇది ఒక చారిత్రక విజయం.అని వరి?ంచారు.

## తిమడాంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**జలుమూరు, జనవరి 2 (వార్త):** తిమడాం గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సుశీల తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఎంపీడీవో చిన్నమ్మడు ఆదేశాల మేరకు గ్రామంలో పరిశుభ్రత చర్యలను విస్తృతంగా చేపట్టామని వెల్లడించారు. గ్రామంలోని వీధులు, కాలువలు శుభ్రం చేయడంతో పాటు చెత్తను సమర్థంగా సేకరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే పారిశుధ్యం పట్ల గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ, గృహాలలో ఉత్పన్నమయ్యే వ్యర్థాలను పంచాయతీ పారిశుధ్య సిబ్బంది వచ్చిన సమయంలోనే అందజేయాలని సూచించారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలకు గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు పంచాయతీ వర్గాలు పేర్కొన్నాయి.

## దినసరి కార్మికుడికి విద్యుదాఘాతం



**సారవకోట, జనవరి 2 (వార్త):** మదనాపురం లో శుక్రవారం విద్యుత్ షాక్‌కు గురై ఎస్.కె. బాబు అనే దినసరి వలస కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల వివరాల మేరకు గ్రామంలోని 3 ఫేస్ హైటెన్షన్ విద్యుత్ తీగల స్తంభం వద్ద పనులు చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ ప్రవాహం తాకడంతో ఆయన కుప్పకూలి పోయాడు. ఇది గమనించిన గ్రామస్తులు వెంటనే స్పందించి గాయపడిన కార్మికుడిని హుటా హుటిన టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కార్మికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలి




**నరసన్నపేట, జనవరి 2(వార్త):** సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 4న విశాఖలో నిర్వహించనున్న అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ట్రెజరర్ అల్లు సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం నరసన్న పేటలోని ఆదివారపు పేటలో గల శ్రీ సంతోషిమాత భవన నిర్మాణ కార్మికుల సంఘం భవనం వద్ద సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వ హించారు. ఈ సంద ర్భంగా అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల హక్కులు, జీవన భద్రత, కనీస వేతనాల అమలు వంటి సమస్యలపై దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిలభారత మహాసభలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని కార్మిక సంఘాలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ర్యాలీలో సీఐటీయూ నాయకులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొని నినాదాలు చేస్తూ మహాసభల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు.

## అంగన్వాడీ కార్యకర్తలు బాధ్యతగా పని చేయాలి

**పలాస, జనవరి 2(వార్త):** అంగన్వాడీ కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పలాస, వజ్రపుకొత్తూరు మండలాల మినీ అంగన్వాడీ కార్యకర్త నుండి ప్రధాన అంగన్వాడి కార్యకర్తలుగా పదోన్నతి పొందిన 30 (పలాస -17,వజ్రపుకొత్తూరు -13) మంది సభ్యులకు పదోన్నతి పత్రాలను శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు ఫ్రంట్‌లైన్ వర్కర్లుగా పిల్లల పెరుగుదల, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వారు స్థానిక సమాజంలో విశ్వసనీయులుగా పనిచేసి, రోగ నిరోధకాలు, ప్రీ-స్కూల్ విద్య అందిస్తారని, చిత్తశుద్ధి ప్రాముఖ్యతచిత్తశుద్ధితో పని చేయడం అంగన్వాడి సేవల సాఫల్యానికి అవసరం, ఎందుకంటే వారు పిల్లల తల్లిదండ్రులతో నేరుగా సంబంధం పెట్టుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 189 అంగన్వాడి సెంటర్లకు పిల్లలకు సంబంధించి ప్రీ స్కూల్ కిట్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలాస సిడిపిఓ కె పార్వతి, సూపర్వైజర్ లు గంగమ్మ,లత, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# నరసన్నపేట ఏరియా హాస్పిటల్‌కు పూర్వ వైభవం



**నరసన్నపేట, జనవరి 2 (వార్త):** నరసన్నపేట ఏరియా హాస్పిటల్‌కు గత వైభవం తిరిగి తీసుకురావాలని నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. తేదీ 02-01-2026 శుక్రవారం నరసన్నపేట ఏరియా హాస్పిటల్‌లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో నూతనంగా శ్రీమతి బగ్గు అర్చనను నియమించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ నేడు నరసన్నపేట ఏరియా హాస్పిటల్‌ను వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం సాధ్యమైందన్నారు. ఒకప్పుడు కేవలం ఆరుగురు సిబ్బందితోనే వైద్య సేవలు అందించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఘనత ఈ ఆసుపత్రికే దక్కిందని గుర్తు చేశారు. ప్రస్తుతం 23 మంది వైద్యులు పనిచేస్తున్నప్పటికీ ఓపీతో పాటు ఇతర వైద్య సేవల్లో కొంత అలసత్వం కనిపిస్తోందని, దీని వల్ల ఆసుపత్రి పనితీరు తగ్గే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు.

గతంలో సాధించిన స్థాయిని తిరిగి కొనసాగించేందుకు ప్రతి వైద్యుడు బాధ్యతగా పని చేయాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన పీజీఆర్ఎస్‌కు 80 వినతులు




**మందస, జనవరి 2(వార్త):** మందసలో సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి గిరిజన ప్రజలు హాజరై తమ సమస్యలపై వినతులు సమర్పించారు. ఐటీడీఏ ఏపివో జి.చిన్నబాబు అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. బాల్య సాయి గ్రామానికి చెందిన ఎస్.కృషా?రావు తమ గ్రామానికి రహదారి మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. మందస మండలం మొహల్ పడ గ్రామానికి చెందిన పాలక కవిత మా మామ పేరు మీద ఉన్న పట్టాను నా పేరు మీద మార్చాలని వినతిపత్రం సమర్పించారు. మెలియాపుట్టి మండలం సవర కొలిగాం గ్రామంలోని జిపిఎస్ పాఠశాలను మరమ్మత్తు చేయాలని వినతిపత్రం సమర్పించారు. మెలియాపుట్టి మండలం సవర కొలిగాం గ్రామానికి చెందిన సవర ఆనంద్ 1బి, అడంగల్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. మందస మండలం చిన్నకోస్టా గ్రామానికి చెందిన సవర హరికృష? చిన్నకోస్టా పాఠశాలలో రెగ్యులర్ వార్డెన్ ను నియమించాలని వినతిపత్రం సమర్పించారు. మందస మండలం బూరుసాయి గ్రామ ప్రజలు తమ గ్రామానికి అంగన్వాడీ పోస్టు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కొంకడాపుట్టి గ్రామానికి చెందిన ప్రజలు కిల్లోయి కాలనీలో గల బాలికల హాస్టల్ కు ప్రహరీ కూడా మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. బుడార్సింగి గ్రామపంచాయతీని విభజించి కొరడాలు గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ప్రజలు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వై.వెంకటరమణ, ఈఈ రమాదేవి, ఐటీడీఏ సెక్టోరల్ అధికారులు, పలాస డివిజన్ స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పకూలిన ఆరోగ్య వ్యవస్థ

### - మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**హిరమండలం / ఎల్ఎన్ పేట, జనవరి 2(వార్త):** రాష్ట్రంలో కొత్త పింఛన్ల కోసం వేచి చూస్తున్న లక్షలాది మంది నిరుపేదలకు ఈ నూతన సంవత్సరంలో కూడా నిరాశే మిగిలిందని వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గడప గడపకూ అందిన సంక్షేమం, నేడు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అగమ్యగోచరంగా మారిందని విమర్శించారు. కొత్త పింఛన్లు వస్తాయని ఆశగా ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులపై టీడీపీ కూటమి ప్రభుత్వం కనికరం లేకుండా వ్యవహరిస్తోందన్నారు. నూతన సంవత్సర కానుకగా కొత్త పింఛన్లు అందుతాయని భావించిన పేద ప్రజల ఆశలపై ఈ ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు. ?దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో బలోపేతం చేసిన 104, 108 అంబులెన్స్ వ్యవస్థలను ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందన్నారు.అంబులెన్స్‌ల నిర్వహణకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో డీజిల్ లేక వాహనాలు షెడ్లకే పరిమితమయ్యాయి. టైర్లు మార్చకపోవడం, ఇంజిన్ సమస్యలు ఉన్నా పట్టించుకోకపోవడం వలన రోగులను తరలించే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వందల సంఖ్యలో అంబులెన్స్‌లు నేడు రోడ్ల పక్కన మూలపడి ఉన్నాయన్నారు. 104, 108 సేవలను ప్రైవేట్ కాంట్రాక్టర్ల చేతుల్లో పెట్టడం వలన అవి పేదలకు అందని సంజీవనిగా మారాయన్నారు. నెలల తరబడి సిబ్బందికి జీతాలు చెల్లించకపోవడం అత్యంత విచారకరమని,గతంలో ఫోన్ చేసిన నిమిషాల్లోనే వచ్చే అంబులెన్స్, ఇప్పుడు కాల్ సెంటర్ల నిర్వహణ లోపం వలన ఆపదలో ఉన్న వారికి సకాలంలో వైద్యం అంద లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనివలన ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిన ఈ ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, తక్షణమే అంబులెన్స్ వ్యవస్థను పునరుద్ధరించి, పెండింగ్‌లో ఉన్న పింఛన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.




## సీనియర్ లెక్చరర్‌గా వెంకటరమణకు పదోన్నతి



**జలుమూరు, జనవరి 2(వార్త):** లింగాలవలస జడ్పీ పాఠశాలలో బయోలాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గురువెల్లి వెంకటరమణకు సీనియర్ లెక్చరర్‌గా పదోన్నతి లభించింది. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్యాబు, ఇంటర్వ్యూలలో ప్రతిభ చూపినందుకు ఆయనకు ఈ పదోన్నతి దక్కింది. శుక్రవారం వెంకటరమణ మాట్లాడుతూ, తనను వమరవెల్లి డైట్ కళాశాలలో సైకాలజీ సీనియర్ లెక్చరర్‌గా నియమించినట్లు తెలిపారు. విద్యా రంగంలో నిరంతర సేవలు, అంకితభావంతో పనిచేసిన ఫలితంగానే ఈ పదోన్నతి లభించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, స్నేహితులు, విద్యా రంగ ప్రతినిధులు వెంకటరమణను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పదోన్నతి ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

## జాతీయ గట్కా పోటీలకు కోచ్‌గా జ్యోతిరాణి

**నరసన్నపేట, జనవరి 2 (వార్త):** సత్యవరం జడ్పీ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న జ్యోతి రాణి జాతీయస్థాయిలో జరగనున్న గట్కా (కర్ర సాము) పోటీలకు కోచ్‌గా ఎంపికయ్యారు. ఈ ఎంపికతో ఆమెతో పాటు నరసన్నపేట మండలానికి గర్వకారణంగా నిలిచారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలకు కోచ్‌గా అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం లూథియానాలో ఈ గట్కా పోటీలు నిర్వహించ నున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి రాణిని ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయ క్రీడలు, యుద్ధకళలకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంలో ఆమె పాత్ర కీలకమని వారు పేర్కొన్నారు.



## క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ



**ఇచ్ఛాపురం, జనవరి 2(వార్త):** విశ్వశాంతి క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో ఫిజిక్స్ వాలా మరియు వృక్ష విద్య సంస్థలు సౌజన్యంతో క్రికెట్ క్రీడాకారులు కు టి షర్ట్ లు పంపిణీ చేశారు. ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ మరియు22 వ వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్, లోక్కోజి నాగరాజు పాల్గొన్నారు.

## జెసిఐ ఆధ్వర్యంలో గుంతల పూడ్చివేత

**ఇచ్ఛాపురం, జనవరి 2(వార్త):** రోడ్డు మరమ్మతుల పనులు ఇచ్ఛాపురం జె సి ఐ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టారు. సామాన్య ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, రోడ్డుపై ఏర్పడిన గుంతలు మరియు జారుడు పరిస్థితుల కారణంగా జరుగుతున్న స్కిడ్డింగ్, రోడ్డు ప్రమాదాలు వంటి సమస్యలను ముందుగానే గుర్తించిన జెసీఐ స్థానిక సభ్యులు, దీనిని ఒక కొత్త సేవా కార్యక్రమంగా చేపట్టి రోడ్డు మరమ్మతుల పనులను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సమస్యల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన జెసీఐ ఇచ్ఛాపురం అధ్యక్షుడు శ్రావణ్ బోయినా ముందుకొచ్చి సమస్య పరిష్కారానికి నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వీధి మార్గదర్శకుల సహకారం తో పాటు ప్రధాన స్పాన్సర్లు బి. వెంకటరమణ మరియుమాటూరు నానాజీ అందించిన ఆర్థిక, నైతిక సహకారం ఎంతో ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో జెసీఐ సభ్యులు తంగుడు శన్ముఖ్, కాళ్ళ జైదేవ్, వెచ్చ రాము, సంతోష్ సాహు, మటూరు నవీన్, మటూరు స్వరూప్, అనిత్ చౌదరి, యాదం నరేష్ పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమంతో రహదారి భద్రత మెరుగుపడిందని, స్థానిక ప్రజలు జెసీఐ ఇచ్ఛాపురం సభ్యుల సేవాభావాన్ని హర్షిస్తూ అభినందనలు తెలిపారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రైతులకు బాసటగా ప్రభుత్వం

**సోంపేట జనవరి 2(వార్త):** రైతాంగానికి బాసటగా రాష్ట్ర ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని కంచిలి మండలం టిడిపి అధ్యక్షుడు మాదిన రామారావు పేర్కొన్నారు. మండల తహసిల్దార్ ఎం రమేష్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం అంపురం గ్రామంలో ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా రైతుల పక్షపాతి అని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రైతుల భూములను రిసర్వే విషయంలో వేగవంతం చేయడంతో పాటు రీసర్వే పూర్తయిన భూములకు పట్టాదారు పాసు పుస్తకాలను ముద్రించి రైతులకు అందించి వారి ప్రయోజనాలను కాపాడడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రౌలో, సిబ్బంది పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.



# కార్గో ఎయిర్‌పోర్ట్ సర్వేకు సహకరించాలి

**-6 నుంచి గ్రామాల్లో సర్వే**

**-అన్ని పరీక్షలు అనుకూలిస్తేనే ఎయిర్‌పోర్ట్ నిర్మాణం**

**-భూములకు, చెట్లకు వేర్వేరుగా నష్టపరిహారం**

**-ల్యాండ్ పూలింగ్‌తో రైతులకు న్యాయం**

**-కార్గో ఎయిర్‌పోర్ట్ ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డీఓ వెంకటేష్**



**మందస, జనవరి 2(వార్త):** మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో నిర్మించ తలపెట్టిన కార్గో ఎయిర్ పోర్ట్ సర్వేకు రైతులు సహకరించాలని కార్గో ఎయిర్ పోర్ట్ ప్రత్యేక అధికారి, లీగల్ అడ్వైజర్ ఎం.వెంకటేశ్వరరావు, పలాస ఆర్డీఓ జి.వెంకటేష్ కోరారు. మందస తహసీల్దార్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం సర్వే మాత్రమే జరుగుతుందన్నారు. ఉద్దానం ప్రాంతంలో గుర్తించిన ప్రాంతాల్లో ఈ నెల ఆరో తేదీ నుంచి 10వ తేదీ వరకు రైట్స్ సంస్థ ప్రతినిధులు పర్యటించి, సర్వే చేస్తారని చెప్పారు. ఎయిర్పోర్ట్ అథారిటీ సంస్థ రైట్స్ సంస్థ ప్రతినిధులు విజయవాడ వస్తున్నారని, కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణం జరిగే గ్రామాల్లో పర్యటించి.. సర్వేతో పాటు విమానాలు లాండ్ అవ్వడం, టేకాఫ్ తదితర వాటికి అనుకూలమా.. కాదా.. అనే అంశాలు నిపుణులు పరీక్షలు చేస్తారన్నారు. అన్నీ అనుకూలిస్తే మాత్రమే ఎయిర్పోర్ట్ నిర్మాణం జరుగుతుందన్నారు. కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణంతో ఈ ప్రాంతం అభివ ృద్ధి చెందుతుందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. బాధిత రైతులకు ప్రభుత్వం తరపున ప్రత్యేక ప్యాకేజీలు అందిస్తుందని, రైతుల భూములకు వారికి చెందిన ఫలసాయం, ఇతర ఆస్తులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లిస్తుందన్నారు. ల్యాండ్ పూలింగ్ చట్టం కింద ఒక్కో ఎకరాకు 25 సెంట్లు భూమిని తిరిగి రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు తిరిగి ఇచ్చిన ఈ భూమిని అన్ని విధాలుగా ప్రభుత్వం అభివ ృద్ధికి సహాయం అందిస్తుందని వారన్నారు. రైతుల నుంచి సేకరించిన భూములను మార్కెట్ వేల్యు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా నిర?యించి, అదనంగా నష్టపరిహారం ఇస్తుందన్నారు. ఉద్దానం ప్రాంతంలో రైతులకు చైతన్యం కల్పించేందుకు గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి చట్టబద్ధంగా భూ సేకరణ జరుగుతుందని, రైతులకు ఎటువంటి అన్యాయం జరగదని, ఆర్థికాభివ ృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎయిర్పోర్ట్ నిర్మాణ ప్రతిపాదిత గ్రామాలలో రైతులు అనుమానం పడవద్దని, ఈ ప్రాంతం అభివ ృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్గో ఎయిర్ పోర్ట్ ప్రత్యేక అధికారి, లీగల్ అడ్వైజర్ ఎం.వెంకటేశ్వరరావు, పలాస ఆర్డీఓ జి.వెంకటేష్ తో పాటు మందస తహసీల్దార్ మిస్క శ్రీకాంత్, మండల సర్వేయర్ బొడ్డపాటి బాబూరావు కూడా ఉన్నారు.



## 20 రూపాయలకే కేజీ గోధుమపిండి

**శ్రీకాకుళం, జనవరి 2 (వార్త):** సామాన్యులకు అందుబాటులోకి నిత్యాసర వస్తువులు తీసుకొస్తున్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధి పెద్దరెల్లి వీధి ప్రభుత్వ రేషన్ డిపో ద్వారా కార్డుదారులకు 20 రూపాయలకే కేజీ నాణ్యమైన గోధుమపిండిని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. సామాన్యులకు అందుబాటులో నిత్యవసర వస్తువులు ఉండేవిధంగా ప్రభుత్వం క ృషి చేస్తుందని అందులో భాగంగానే 20రూపాయలకు గోధుమపిండిని అందిస్తున్నామని పేర్కొన్నారు. సామాన్యులకు పౌష్టికాహారం అని ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సివిల్ సప్లై అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి



**కోటబొమ్మాళి, జనవరి 2(వార్త):** ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఒక వరమని, బాధితులకు యుద్ధ ప్రాతిపదికన ఆర్థిక సాయం అందించి ఆదుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం కోటబొమ్మాళిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 29 మంది, మరో ఇద్దరు లబ్ధిదారులకు కలిపి రూ.17,22,027 విలువైన చెక్కులను ఆయన ఒకేసారి పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ.. టెక్కలి నియోజకవర్గం నుంచి ఇప్పటివరకు 254 దరఖాస్తులు రాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో 218 మందికి రూ.2,39,71,485 విలువైన చెక్కులను మంజూరు చేయించగలిగామని వివరించారు. మండలాల వారీగా వివరాలను వెల్లడిస్తూ.. కోటబొమ్మాళిలో 68 మందికి రూ.71.19 లక్షలు, సంతబొమ్మాళిలో 79 మందికి రూ.98.99 లక్షలు, టెక్కలి మండలంలో 30 మందికి రూ.30.62 లక్షలు, నందిగాం మండలంలో 41 మందికి రూ.38.89 లక్షల మేర సాయం అందిందని తెలిపారు. మరో 12 దరఖాస్తులు పది రోజుల్లో సిద్ధమవుతాయని, ఇటీవల పంపిన మరికొన్ని దరఖాస్తులు ముఖ్యమంత్రి కార్యాలయంలో పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సీఎం సహాయనిధిని పొందేందుకు ఎన్నో ఆంక్షలు ఉండటంతో నిరుపేదలు ఇబ్బందులు పడ్డారు. గత పాలనలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా సీఎం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నాం. ప్రస్తుత ప్రభుత్వం ఎంతో ఉదారంగా స్పందిస్తూ ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందడమే కాకుండా, వారి ఆర్థిక ఇబ్బందులు తొలగించేలా తమ ప్రభుత్వం క ృషి చేస్తోందని వెల్లడించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక ధరలకు యూరియా అమ్మితే చర్యలు

**శ్రీకాకుళం, జనవరి 2 (వార్త):** జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత లేదని, రైతులకు అవసరమైన యూరియాను నిరంతరం అందుబాటులో ఉంచుతున్నామని జిల్లా వ్యవసాయ అధికారి కోరాడ త్రినాధ స్వామి తెలిపారు. 2025-26 రబీలో అన్ని రకాల పంటల కోసం మొత్తం 26,000 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. గతేడాది అక్టోబరు 1 నుంచి ఈ ఏడాది జనవరి 2వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా 13,434 మెట్రిక్ టన్నుల విక్రయాలు జరిగాయని వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలోని కో-ఆపరేటివ్ సొసైటీలు, రైతు భరోసా కేంద్రాలు, మార్క్ ఫెడ్ మరియు ప్రైవేట్ డీలర్ల వద్ద 857 మెట్రిక్ టన్నుల నిల్వలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువుల సరఫరా జరుగుతోందని, రైతులకు కావాల్సిన నిల్వలను వారం ముందే ప్రతిపాదించి సకాలంలో అందిస్తున్నామని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు ప్రతిరోజూ ప్రైవేటు దుకాణాలను తనిఖీ చేస్తూ నిల్వల వివరాలను రైతులకు చేరవేస్తున్నారని పేర్కొన్నారు. సాంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా వస్తున్న నానో యూరియా, నానో డి.ఎ.పిలపై రైతులు మొగ్గు చూపాలని సూచించారు. ఎరువుల విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. క ృత్రిమ కొరత సృష్టించినా, నిల్వలను ఇతర ప్రాంతాలకు మళ్లించినా లేదా ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయించినా ఎరువుల నియంత్రణ చట్టం-1985 ప్రకారం లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

# ఏటీఎం@ఎనీటైం మూత

**-మందసలో ఎస్‌బీఐ ఏటీఎం పనితీరుపై ప్రజల అసహనం**

**-అర్జెంటుగా నగదు కావాలంటే ఇబ్బందులు**



**మందస, జనవరి 2(వార్త):** సాంకేతికత పెరుగుతోంది.. కానీ, మందసలో మాత్రం ఇవేమి కనిపించవు.. పెద్ద పెద్ద బ్యాంకులుగా చెప్పుకునే భారతీయ స్టేట్ బ్యాంక్ ఏటీఎంలు సైతం సక్రమంగా పని చేయకపోవడం, మూత పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మందసలో పలు ఆటో మెషీన్ టెల్లర్లు ఉన్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, ప్రయాణీకులు, ప్రైవేటు బస్సుల్లో ప్రయాణించే ఒడిశా ప్రయాణీకులు, మండల కేంద్రానికి వచ్చే గ్రామీణులకు నగదుకై ఏటీఎంలపై ఆధారపడుతుంటారు. కొన్ని సమయాల్లో బ్యాంకుల్లో నగదు విత్ డ్రా వెళ్తే.. నగదు లేదంటూ.. పరిమితి మించి నగదు ఇవ్వమని.. ఎస్బీఐ నియమించిన కేంద్రాల్లో తీసుకోమని సిబ్బంది సలహాలు, సూచనలు ఇస్తుండడంతో వినియోగదారులు విసిగిపోతున్నారు. ఏటీఎం కొన్నిసార్లు నెలల తరబడి పని చేయకపోవడంతో ప్రజలు అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నారు. జేబుల్లో డబ్బులేకుండా ఏటీఎంలపై ఆధారపడి మందస వస్తే.. అడుక్కు తినడమే అంటూ బహిరంగంగానే చలోక్తు విసురుతున్నారు. పలు బ్యాంకులు మందసలో ఉన్నప్పటికీ.. వాటికి సంబంధించిన ఒక్క ఏటీఎం కూడా 10రోజుల పాటు సక్రమంగా పని చేసిన దాఖలాలు లేవు. మందస వెనుకబడిన ప్రాంతం కావడంతో అధికార యంత్రాంగం ప్రజల బాగోగులు పట్టించుకోవడంలేదన్న ఆవేదన ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. కాగా, డిపాజిట్లు, ఆర్డీలు సేకరించడంతో ఉన్న శ్రద్ధ ప్రజలకు సేవలు అందించడంలో లేదని ఖాతాదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా.. బ్యాంకులు స్పందించి, ప్రజలకు ఏటీఎం సేవలు ఎనీ టైం అందుబాటులో ఉండేలా చూడాలని వారు కోరుతున్నారు.

## చేపల పెంపకంతో ఉపాధి : ఎమ్మెల్యే అశోక్



**సోంపేట. జనవరి 2(వార్త):** చెరువులలో ప్రభుత్వం అందజేస్తున్న చేప పిల్లల పెంపకంతో లబ్ధిదారులకు మంచి ఉపాధి లభిస్తుందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. సోంపేట మండలానికి సంబంధించి గిరిజన గ్రామాలలో అనేకమంది లబ్ధిదారులకు 14 చెరువులలో చేపల పెంపకానికి అవకాశం కల్పిస్తూ ఐటిడిఏ ద్వారా శుక్రవారం చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం సతశాతం సబ్సిడీతో అందిస్తున్న చేప పిల్లలను చెరువుల్లో పెంచుకుంటూ మంచి ఉపాధి పొందాలని కోరారు. గిరిజనుల ప్రయోజనాల కోసం వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో క ృతనిచ్చాయంతో క ృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అంకితభావంతో క ృషిచేసి విజయవంతం చేసి మరందరికో సూర్తిగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా రామయ్య పట్నం గ్రామానికి చెందిన మత్స్యకారుడు నిట్ట గోపాల్ కు పి ఎం ఎస్ వై పథకం కింద 40 శాతం సబ్సిడీతో మంజూరైన లగేజీ ఆటోను ఎమ్మెల్యే అశోక్ ప్రారంభిస్తూ లబ్ధిదారుడు గోపాల్ కు అందజేశారు.

కార్యక్రమంలో మత్స్యశాఖ అభివ ృద్ధి అధికారి రవికుమార్ మత్స్య శాఖ సిబ్బంది, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన,జిల్లా మత్స్యకార సహకార సంఘ డైరెక్టర్ బడే తమ్మారావు ఏఎంసీ డైరెక్టర్ ధనరాజు తదితరులు పాల్గొన్నారు

## పట్టాదారు పాసు పుస్తకాలతో భూ హక్కులు



**సోంపేట, జనవరి 2(వార్త):** ప్రభుత్వం కొత్తగా మంజూరు చేస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు సమగ్రమైన భూహక్కులను కల్పించడమే లక్ష్యమని సోంపేట తహసిల్దారు బి అప్పలస్వామి పేర్కొన్నారు. ఈ మేరకు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని తొలిరోజైన శుక్రవారం మండలంలో భూషభద్ర, జింకి భద్ర గ్రామాల్లో తహసీల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మద్దిల విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొనగా తాసిల్దార్ తో పాటు రెవెన్యూ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ రైతులకు పలు సూచనలు చేశారు. భూమిపై రైతులకు గల సంపూర? హక్కులను తెలియపరుస్తూ ప్రభుత్వం అధునాతనంగా ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పాసుపుస్తకాలు భవిష్యత్తులో రైతుకు ఎంతో ప్రయోజనం కల్పిస్తాయని అన్నారు. ఇప్పటివరకు రీ సర్వే జరిగిన గ్రామాల్లో సంబంధిత రైతులకు పాసు పుస్తకాలు అందించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ అప్పలస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిఖిల్, వీఆర్వో జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటలకు అనుకూలంగా హై స్కూల్ మైదానం



**సోంపేట, జనవరి 2(వార్త):** సోంపేట మండలం ఉప్పలం పంచాయతీ నడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యార్థులు ఆటలకు అనుకూలంగా తీర్చిదిద్దారు. చెత్తాచెదారాలు, మైదానం నిండా గోతులు ఇతరత్రా సమస్యలతో విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉన్న క్రీడా మైదానాన్ని చక్కగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్ బట్టి మాధవరావు నడుంబిగించారు. ఈ మేరకు శుక్రవారం పంచాయతీ నిధులతో జెసిబి ఏర్పాటు చేసి మైదానం మొత్తాన్ని శుభ్రపరిచి విద్యార్థుల అవసరాలకు అనుకూలంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమం పట్ల హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు చక్రధర్, ఉపాధ్యాయులు విద్యార్థులు సర్పంచ్ మాధవరావు క ృషిని అభినందించారు.

## హత్యాయత్నం కేసు నమోదు

**సంతబొమ్మాళి, జనవరి 2(వార్త):** కోటబొమ్మాళి మండలం నిమ్మాడ గ్రామానికి చెందిన కింజరాపు అప్పన్న పై సంతబొమ్మాళి పోలీస్ స్టేషన్లో హత్యాయత్నం కేసు నమోదు అయినట్లు సంతబొమ్మలు ఎస్సై వై సింహాచలం శుక్రవారం తెలిపారు. డిసెంబర్ 31వ తేదీన ఇరువర్గాల మధ్య రాజీ ప్రయత్నంలో భాగంగా కింజరాపు అప్పన్న అనే వ్యక్తి చెట్ల తాండ్ర గ్రామానికి చెందిన చెక్క రామారావు పై దాడి చేసి హత్యాయత్నం కు పాల్పడ్డారని తెలిపారు. దీంతో చెక్క రామారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి జనవరి ఒకటో తేదీన నరసన్నపేట సబ్ జైలుకు రిమాండ్కు కింజరాపు అప్పన్నను తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## జాగృతి క్యాలెండర్ ఆవిష్కరణ



**సోంపేట, జనవరి 2(వార్త):** కొర్లాం గ్రామానికి చెందిన జాగ ృతి స్వఛ్ఛంద సంస్థ ముద్రించిన 2026 క్యాలెండర్ను ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ శుక్రవారం ఆవిష్కరించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామ్ బుడ్డి గణపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రయోజనాల కోసం నిరంతరం క ృషి చేస్తున్న జాగ ృతి స్వఛ్ఛంద సంస్థను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కొర్లాం ఉప సర్పంచ్ తామాడ వాసుదేవరావు, పెద్దింటి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సురంగి రాజా మైదానంలో క్రికెట్ పోటీలు




**ఇచ్ఛాపురం, జనవరి 2(వార్త):** ఇచ్ఛాపురం సురంగి రాజా మైదానంలో క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీలు బెర్హంపూర్ గెలాక్సీ ఇచ్ఛాపురం ఎఫ్‌సిసి జట్ల మధ్య జరిగాయి. టాస్ గెలిచి ఇచ్ఛాపురం జట్టు ఫీల్డింగ్ ఎంచుకున్నారు. నిర్ణీత 20 ఓవర్లలో బెర్హంపూర్ 181/4 పరుగులు చేసింది. గణేష్‌కుమార్ 62 (49), తుషార్ 55 (37) పరుగులు చేశారు. అనీల్ 2 వికెట్లు తీశారు. ఇచ్ఛాపురం జట్టు 184/5 (18.4) బంతుల్లో పరుగులు చేసి గెలిచింది. రుషి 70 (41), సంతోష్ 40(30) పరుగులు చేయగా, సూరజ్, సంగ్రామ్ 2 వికెట్లు తీశారు. రిషికి మాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. అంపైర్స్‌గా సాయిదీపు, సిద్దు స్కోరర్లుగా అజయ్, ప్రసన్న వ్యవహరించారు.

## రైల్వే గేట్ల రహితంగా రాష్ట్రం

**శ్రీకాకుళం, జనవరి 2(వార్త):** రాష్ట్రంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేస్తూ, ప్రమాదాల నివారణకు రైల్వే గేట్ల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. రైల్వే బోర్డు నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని రైల్వే గేట్ల స్థానంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి రైల్వే శాఖతో కలిసి సంయుక్త కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ భారీ ప్రాజెక్టు విజయవంతం కావడానికి రైల్వే, ఆర్అండ్‌బీ, మున్సిపాలిటీలు, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల మధ్య సమన్వయం అవసరమని సీఎస్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి వారం ఆన్‌లైన్‌లో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పట్ల సానుకూల ద ృక్పథంతో స్పందిస్తూ, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఫిబ్రవరి 10లోగా 'యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే' ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టమైన గడువు విధించారు.

### జిల్లాలో ఎరువుల కొరత ఉండకూడదు: కలెక్టర్

సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైల్వే గేట్ల తొలగింపునకు అవసరమైన కసరత్తు ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం వ్యవసాయ శాఖ జేడీ త్రినాథ స్వామి, ఇతర అధికారులతో ఎరువుల సరఫరాపై సమీక్షించారు. రైతుల అవసరాలకు తగ్గట్టుగా ఎరువులను అందుబాటులో ఉంచాలని, పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వ్యవసాయ సహాయకులకు దిశానిర్దేశం చేశారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546